ప్రజల చేతిలో
# ఆయుధం
The Common People's Voice
www.ayudamdaily.com
ఆదివారం | సెప్టెంబరు 06, 2026 | సంపుటి : 7 | సంచిక : 83 | పేజీలు : 2

## ఎవరినిపడితే వారిని బీజేపీలోకి చేర్చుకోం



మాజీ మంత్రి కొండా సురేఖను బీజేపీలో చేర్చుకుంటారనే ప్రచారంపై ఆ పార్టీ సీనియర్ నేత మురళీధర్‌రావు స్పందించారు. ఎవరినిపడితే వాళ్లను పార్టీలో చేర్చుకోబోమని వ్యాఖ్యానించారు. "కాంగ్రెస్‌లో సంక్షోభం ప్రారంభమైంది. దాన్ని పక్కదారి పట్టించేందుకే ఇలాంటి కథనాలు వస్తున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీనే" అని మురళీధర్‌రావు అన్నారు.

– ఆయుధం, హైదరాబాద్

# ఏఐ విప్లవంలో హైదరాబాద్ అగ్రగామి

- దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్
- రూ.70 వేల కోట్లు పెట్టుబడి
- ప్రభుత్వంతో టీసీఎస్ అనుబంధ సంస్థ హైపర్ వాల్ట్ ఒప్పందం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, ఆయుధం:
హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు టీసీఎస్ అనుబంధ సంస్థ హైపర్ వాల్ట్ ప్రకటించింది. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సచివాలయంలో టీసీఎస్ హైపర్ వాల్ట్ ప్రతినిధుల బృందం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో శనివారం సమావేశమైంది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతోపాటు మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. టీసీఎస్ సీఈఓ కె.కృతివాసన్, సీవోవో ఆర్తి సుబ్రమణియన్, హైపర్ వాల్ట్ ప్రెసిడెంట్ వి.రాజన్న, హైపర్ వాల్ట్ సీఈఓ, ఎండీ దీపేష్ నందా సమావేశంలో పాల్గొన్నారు.

(– వివరాలు 2 లో..)





## విశ్రాంత ఉద్యోగికి కొమ్మాలుకు పరామర్శ

**హనుమకొండ, ఆయుధం:** నీటిపారుదల శాఖ విశ్రాంత ఉద్యోగి కనుకుంట్ల కొమ్మాలు ను బిల్డర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ వేముల సత్యమూర్తి, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్ శనివారం పరామర్శించారు. హనుమకొండ హౌసింగ్ బోర్డు కాలనీలోని ఆయన స్వగృహంలో అనారోగ్యంతో బాధపడుతున్న కొమ్మాలును మీరు కలిసి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గత కొంతకాలంగా కొమ్మాలు వృద్ధాప్యంతో పాటు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పండ్లు, ఫలాలు అందజేసి సమయానుకూలంగా ఔషధాలు వాడాలని వారు సూచించారు. కనుకుంట్ల కొమ్మాలును పరామర్శించిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సాంబారి సమ్మా రావు, పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు బాల్నే శరత్ బాబు, సీనియర్ జర్నలిస్టులు గడ్డం కేశవమూర్తి, వేముల సదానందం, వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కుడా చైర్‌పర్సన్‌గా గుండు సుధారాణి బాధ్యతలు

## శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, అధికారులు





**హనుమకొండ, ఆయుధం:** కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(కుడా) చైర్‌పర్సన్‌గా గుండు సుధారాణి శనివారం బాధ్యతలు స్వీకరించారు. హనుమకొండలోని కుడా కార్యాలయంలో ని ఛాంబర్ లో అధికారికంగా కుడా చైర్ పర్సన్ గా గుండు సుధారాణి పదవీ బాధ్యతలు చేపట్టారు. వరంగల్ పశ్చిమ, స్టేషన్ ఘన్‌పూర్, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కె.ఆర్.నాగరాజు, కుడా వైస్ చైర్మన్/ హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, జి డబ్ల్యుఎంసి కమిషనర్ వెంకన్న, తదితరుల సమక్షంలో కుడా చైర్ పర్సన్ గా గుండు సుధారాణి బాధ్యతలు స్వీకరించారు.

బాధ్యతలు స్వీకరించిన గుండు సుధారాణికి ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, జి డబ్ల్యూ ఎం సీ కమిషనర్ లు పుష్పగుచ్చాలు, పూలమొక్కలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం గుండు సుదారాణి మాట్లాడుతూ... తనకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కుడా పరిధిలో పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని పేర్కొన్నారు.

### అభినందనల వెల్లువ

కుడా చైర్ పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన గుండు సుధారానికి పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కుడా సిపిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, వివిధ శాఖల అధికారులు, జి డబ్ల్యూ ఎం సి అడిషనల్ కమిషనర్ జోన, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, వింగ్ అధికారులు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈవీ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ అయుబ్, నాయకులు నల్గొండ రమేష్, మాజీ కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, గుండేటి నరేంద్ర కుమార్, గుండు ఆశ్రిత విజయరాజ్, ముష్కమల్ల అరుణ సుధాకర్, బైరబోయిన ఉమా దామోదర్, పోశాల పద్మస్వామి, గుండు చందన పూర్ణచందర్, పల్లం పద్మ రవి, ఓనీ భాస్కర్, ఆకుతోట శిరీష్, చీకటి శారద ఆనంద్, నెక్కొండ కవిత కిషన్, మామిండ్ల రాజు, జన్ను శిదారాణి అనిల్, ఈదురు అరుణ విక్టర్, తూర్పాటి సులోచన, ఎలుగం లీలావతి సత్యనారాయణ, పలువురు ప్రజా ప్రతినిధులతో పాటు తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి, అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సాంబారీ సమ్మారావు, వరంగల్ హనుమకొండ జిల్లాల పద్మశాలి సంఘం అధ్యక్షులు ఆడెపు రవీందర్, బచ్చు ఆనందం, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ వడ్నాల నరేందర్, ఉమ్మడి జిల్లా నాయకులు డాక్టర్ గడ్డం భాస్కర్, గడ్డం కేశవమూర్తి, వరంగల్ హనుమకొండ జిల్లాల ప్రధాన కార్యదర్శులు గోరంట్ల రాజు, కేదాసి వెంకన్న, నాయకులు డాక్టర్ వంగరి సూర్యనారాయణ, బేతి అశోక్ బాబు, యూత్ అధ్యక్షులు రాకేష్, నర్సంపేట, పర్కాల, భూపాలపల్లి తొర్రూరు ఇతర ప్రాంతాల పద్మశాలి సంఘం నాయకులు అన్ని డివిజన్ల పద్మశాలి సంఘాల నాయకులు, గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు అన్నమనేని జగన్మోహన్రావు, ఈగ వెంకటేశ్వర్లు, టీఎన్జీవో హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, నాయకులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, ఛాంబర్ ప్రతినిధులు, వరంగల్ బులియన్ మర్చంట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పడిశాల నాగరాజు, అధ్యక్షులు గుండు శ్రీనివాస్, అసోసియేషన్ ప్రతినిధులు, బట్టల వర్తక సంఘం అధ్యక్షులు గుండా నమ:శివాయ, సంఘం ప్రతినిధులు, వరంగల్ ఐరన్ అండ్ హార్డ్వేర్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రతినిధులు, ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు,



ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుడా అధికారులు, సిబ్బంది పాల్గొని నూతనంగా కుడా చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన గుండు సుధారాణికి అభినందనలు తెలిపారు.



2 లో

## యువతను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్

- పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



## ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి..

- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు
- ఎంజేపీ బాలికలకు 30 డ్యూయల్ డెస్క్ బెంచీల విరాళం

**వరంగల్, ఆయుధం:** ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని, సమాజ నిర్మాణంలో వారి పాత్ర అత్యంత కీలకమని వక్తలు పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమకొండ థౌజండ్ పిల్లర్స్, మహాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల, ఉర్సు సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉర్సులోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 320ఎఫ్ గవర్నర్ లయన్ నరహరి సుధాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ లయన్ జనగామ అంజిరెడ్డి అధ్యక్షత వహించారు. లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, ఐపీడీజీ, మల్టిపుల్ కౌన్సిల్ 320 వైస్ చైర్మన్, లయన్ రేవూరి రమణారెడ్డి తదితరులు విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, సేవాభావాన్ని పెంపొందించడంలో వారు అందిస్తున్న సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

### - రూ.1.50 లక్షల విలువైన బెంచీల విరాళం

విద్యార్థుల సౌకర్యార్థం లయన్స్ క్లబ్ సభ్యులు వ్యక్తిగతంగా 30 డ్యూయల్ డెస్క్ బెంచీలను, సుమారు రూ.1.50 లక్షల విలువైన సామగ్రిని విరాళంగా అందించేందుకు (మిగతా 2లో..)



## విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసే ప్రతి టీచర్ ఉత్తములే

- ప్రభుత్వ ప్రత్యేక చొరవతో మారిన ప్రభుత్వ బడుల రూపురేఖలు
- హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
- కలెక్టరేట్ లో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం
- జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

2 లో

## నిమజ్జన ప్రదేశాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- బల్దియా కమిషనర్ వెంకన్న



2 లో



## వర్ధన్నపేట గడ్డపై కదం తొక్కిన విద్యార్థి లోకం

- విద్యార్థులు, నిరుద్యోగులతో అరూరి భారీ ర్యాలీ
- ర్యాలీని అడ్డుకునే ప్రయత్నం చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు
- కాంగ్రెస్ గుండాల దాడిని ప్రతిఘటించిన బీఆర్ఎస్ శ్రేణులు



**హనుమకొండ, ఆయుధం:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల దగా పాలన నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన వారం రోజుల పోరుబాట కార్యక్రమంలో భాగంగా నాల్గవ రోజు వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని భీమారం జంక్షన్ నుండి ఎర్రగట్టుగుట్ట జంక్షన్ వరకు వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఫీజు రీయింబర్స్మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ కొరకు విద్యార్థులతో కలిసి ర్యాలీలో నిర్వహించారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో యువత, విద్యార్థుల భవిష్యత్తును మార్చుతామని యూత్ డిక్లరేషన్ పేరుతో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. 1000 రోజులు పూర్తయినా వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా యువతను మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న 11,300 కోట్ల ఫీజు రియాంబర్మెంట్, స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలన్నారు. యూత్ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను యుద్ధ ప్రాతిపాదికన అమలు చేయాలని అన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్ ను అంధకారంలోకి నెట్టే జీవో 97 రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, నిరుద్యోగులు తమ హక్కుల కోసం రోడ్లపైకి వచ్చి పోరాడాల్సిన పరిస్థితి రావడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అని అన్నారు. విద్యార్థులు స్వచ్ఛందంగా ర్యాలీ రావడానికి సిద్ధంగా ఉన్నారని.. వాళ్లు రాకుండ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలేజీలపై తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్నారని ఆరోపించారు. యువత భవిష్యత్తుతో చెలగాటం ఆడకుండా వెంటనే హామీలను అమలు చేయాలని.. లేదంటే నిరుద్యోగులు, విద్యార్థుల పక్షాన ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం అని అరూరి రమేష్ హెచ్చరించారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వం.. కేసులకు భయపడవద్దు.. కార్యకర్తలను, నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటాము అని అన్నారు.



# పిన్నింటి బాలాజీరావుకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

**హైదరాబాద్, ఆయుధం:** ఉపాధ్యాయుడు పిన్నింటి బాలాజీ రావు తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. కొడంగల్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో ఈ అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కే.కేశవరావు, ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితరాణ, టెక్నికల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి శ్రీదేవ సేన, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# యువతను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్: చల్లా ధర్మారెడ్డి

- కాంగ్రెస్ 1000 రోజుల దగా పాలనపై బీఆర్ఎస్ పోరుబాట
- పరకాలలో అంబేద్కర్ సెంటర్ నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ
- విద్యార్థులను అడ్డుకున్న పోలీసుల తీరుపై చల్లా ధర్మారెడ్డి ఆగ్రహం

**పరకాల, ఆయుధం:** ఎన్నికల ముందు యువతకు అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను గాలికొదిలేసిందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మండిపడ్డారు. విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి యువత తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల విఫల పాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా నాలుగో రోజు పరకాల పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ కూడలి వరకు సాగి తిరిగి అంబేద్కర్ సెంటర్‌కు చేరుకుంది. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొని తమ మద్దతు తెలిపారు. అయితే ర్యాలీలో పాల్గొనేందుకు వస్తున్న పాలిటెక్నిక్ విద్యార్థులను పోలీసులు అడ్డుకోవడంపై చల్లా ధర్మారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. “విద్యార్థులను చూస్తే రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి ఎందుకంత భయం? ప్రశ్నించే గొంతులను అడ్డుకోవడం చేతగాని పాలనకు నిదర్శనం” అని విమర్శించారు.

హామీలు ఎక్కడ రేవంత్‌రెడ్డి?

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా యువతను మోసం చేస్తోందని చల్లా ధర్మారెడ్డి ఆరోపించారు. ''నిరుద్యోగులకు నెలకు రూ.4,000 భృతి ఏమైంది? తొలి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయి? జాబ్ క్యాలెండర్ ఎక్కడ? యూత్ కమిషన్ ఏర్పాటు ఏమైంది? విద్యార్థులకు రూ.10 లక్షల వడ్డీలేని రుణాలు ఎక్కడ? విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఏమయ్యాయి? రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు ఎక్కడ? ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయి? ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు విదేశీ విద్య కోసం రూ.25 లక్షల ఆర్థిక సహాయం ఎక్కడ? బీఆర్ఎస్ హయాంలో.. విద్యారంగానికి పెద్దపీట వేశాం.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టాం.'' అని చల్లా ధర్మారెడ్డి తెలిపారు. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని జీఓ 97ను వెంటనే రద్దు చేయాలని చల్లా ధర్మారెడ్డి డిమాండ్ చేశారు. యువత భవిష్యత్తుతో ఆడుకుంటే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదు. విద్యార్థులకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం.. ప్రజాక్షేత్రంలో నిలదీస్తాం” అని చల్లా ధర్మారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, యువజన నాయకులు, విద్యార్థులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## కుండే కిరణ్‌కు జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు

**వరంగల్, ఆయుధం:** హన్మకొండ జిల్లా లో గురుపూజోత్సవము లో భాగంగా 202627 సంవత్సర సంబందించి శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానోత్సవం జరిగింది. ఐనవోలు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పంతినిలో వ్యాయామ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న కుండె కిరణ్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపికయ్యారు. హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ చేతులు మీదుగా పురస్కారం ప్రదానం చేశారు. కాగా, కుండె కిరణ్ కు గ్రామ పెద్దలు, స్కూల్ హెచ్.ఎం పులి ఆనందం, పాఠశాల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు కోల రవి, గుడికందుల సమ్మయ్య, నిర్మల, జాతీయ అవార్డు గ్రహీత మండల నరసింహ రాములు, మదర్ తెరిసా అవార్డు గ్రహీత చీర భరత్ తదితరులు అభినందనలు తెలిపారు.

# ఏఐ విప్లవంలో హైదరాబాద్ అగ్రగామి

- దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్
- రూ.70 వేల కోట్లు పెట్టుబడి
- ప్రభుత్వంతో టీసీఎస్ అనుబంధ సంస్థ హైపర్ వాల్ట్ ఒప్పందం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఆయుధం:** హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు టీసీఎస్ అనుబంధ సంస్థ హైపర్ వాల్ట్ ప్రకటించింది. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సచివాలయంలో టీసీఎస్ హైపర్ వాల్ట్ ప్రతినిధుల బృందం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో శనివారం సమావేశమైంది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతోపాటు మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. టీసీఎస్ సీఈఓ కె.కృతివాసన్, సీవోవో ఆర్తి సుబ్రమణియన్, హైపర్ వాల్ట్ ప్రెసిడెంట్ వి.రాజన్న, హైపర్ వాల్ట్ సీఈఓ, ఎండీ దీపేష్ నందా సమావేశంలో పాల్గొన్నారు. అమెరికా నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓపెన్ ఏఐ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ఉదయ్ రుద్రరాజు సమావేశంలో పాల్గొన్నారు.




## -రూ.70వేల కోట్ల పెట్టుబడి!

హైదరాబాద్‌లో 250 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో 1 గిగావాట్ (1,000 మెగావాట్లు) సామర్థ్యంతో ఈ అత్యాధునిక ఏఐ డేటా సెంటర్ క్యాంపస్‌ను అభివృద్ధి చేయనున్నారు. హైపర్ వాల్ట్‌తోపాటు భాగస్వామ్య సంస్థలు ఈ ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణకు దాదాపు రూ.70 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నారు. ఈ ప్రాజెక్టుతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 7 వేల ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఏఐ కంపెనీలు, హైపర్‌స్కేలర్లు, గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్‌కు అవసరమైన భారీ కంప్యూటింగ్ మౌలిక వసతులను ఈ క్యాంపస్ అందించనుంది. అధిక సామర్థ్యమున్న కంప్యూటింగ్ వ్యవస్థలు, లిక్విడ్ కూలింగ్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దనున్నారు. దేశంలోని అత్యంత అధునాతన, అతిపెద్ద ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్యాంపస్‌లలో ఇది ఒకటిగా నిలవనుంది.

## దేశానికే ఇది చారిత్రాత్మక ప్రాజెక్టు

తెలంగాణకే కాకుండా దేశానికి ఇది చారిత్రాత్మక ప్రాజెక్టు అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఏఐ విప్లవంలో హైదరాబాద్ ప్రపంచస్థాయిలో అగ్రగామిగా ఎదుగుతోందని అభిప్రాయపడ్డారు. ఏఐ మోడల్స్, కంప్యూటింగ్ సామర్థ్యం భవిష్యత్తులో కీలక ప్రజా మౌలిక వసతులుగా మారనున్న తరుణంలో ఆ సామర్థ్యం తెలంగాణలోనే అందుబాటులో ఉండటం రాష్ట్రానికి గొప్ప ప్రయోజనమని పేర్కొన్నారు. తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన టీసీఎస్ ప్రతినిధులను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. ప్రభుత్వం తరపున తగిన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. టీసీఎస్ తీసుకున్న ఈ నిర్ణయంతో తన కల నెరవేరిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ఆశించిన విధంగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి బలమైన పునాది పడిందన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్2047 ప్రకారం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని సాధించే దిశగా ఈ ప్రాజెక్టు కీలక ముందడుగు అని అభివర్ణించారు.

# నిమజ్జన ప్రదేశాల్లో ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

- భక్తులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి
- జిడబ్ల్యూఎంసి కమిషనర్ వెంకన్న



**వరంగల్, ఆయుధం:** నిమజ్జన ప్రదేశాల్లో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిడబ్ల్యూఎంసి కమిషనర్ టి.వెంకన్న అధికారులను ఆదేశించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల అనంతరం నిర్వహించనున్న వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రేటర్ వరంగల్ నగరపాలక సంస్థ పరిధిలోని నిమజ్జన ప్రదేశాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లను శనివారం క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉర్సుగుట్ట చెరువు, బంధం చెరువు, నిమజ్జన పాయింట్లను ఇంజనీరింగ్ శానిటేషన్ అధికారులతో కలిసి కమిషనర్ సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాల్లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రదేశాలకు వెళ్లే ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులను పరిశీలించి, అవసరమైన చోట్ల రోడ్డు మరమ్మతులు, గుంతల పూడ్చివేత, రహదారుల చదును, లైటింగ్, చెరువులలో గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత వంటి పనులను వెంటనే పూర్తి చేసి ఈనెల 14వ తేదీలోగా సిద్ధంగా ఉండాలని సూచించారు. నిమజ్జన సమయంలో వాహనాల రాకపోకలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున రహదారులు సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా నిమజ్జన ప్రదేశాల పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్ సూచించారు. చెత్తాచెదారం పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా చర్యలు చేపట్టాలని, నిమజ్జనానికి ముందు మరియు అనంతరం పారిశుధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

నిమజ్జన ప్రదేశాల్లో భక్తులు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను ముందుగానే ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ వెంకన్న స్పష్టం చేశారు. నిమజ్జన ప్రదేశాలకు సంబంధించిన పనుల్లో ఎలాంటి జాప్యం ఉండకూడదని, నిర్దేశించిన సమయంలోగా అన్ని పనులను పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సాఫీగా జరిగేలా నగరపాలక సంస్థ పరిధిలోని సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని కమిషనర్ సూచించారు. ముఖ్యంగా భక్తులు నిమజ్జన ప్రదేశాలకు చేరుకునే సమయంలో, తిరిగి వెళ్లే సమయంలో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలు, భక్తుల సౌకర్యం మరియు నగర పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ నిమజ్జన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లన్నీ సకాలంలో, సమర్థవంతంగా పూర్తి చేయాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మహేందర్, సంతోష్ బాబు, రవికుమార్, మాధవి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



## కుడా చైర్ పర్సన్‌కు శామంతుల సన్మానం

**వరంగల్, ఆయుధం**: కుడా చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన గుండు సుధారాణి ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన పోపా (పద్మశాలి ఆఫీసియల్స్ అండ్ ప్రొఫషనల్స్ అసోసియేషన్) రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ శనివారం కుడా కార్యాలయంలో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక బద్దంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోపా జిల్లా అధ్యక్షులు గుండు కామేశ్వర్, ప్రధాన కార్యదర్శి పాము శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోషికొండ సుధాకర్, గుండేటి సతీష్, న్యాయవాదులు గంజి గణేష్, మెరుగు సుభాష్, చెన్నూరు రమేష్, బొమ్మ నాగరాజు, ముత్యాల విజయ్, పోపా ప్రతినిధులు దిడ్డి అనిల్, మాటేటి అశోక్ కుమార్, సంతోష్ శామంతుల శ్రీధర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలకు సాఫీగా తాగునీటి సరఫరా

- కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
- శాయంపేట మండలం జోగంపల్లిలోని మిషన్ భగీరథ నీటి శుద్ధీకరణ ప్లాంటును పరిశీలించిన కలెక్టర్



**హనుమకొండ, ఆయుధం:** శాయంపేట మండలంలోని గ్రామాలకు తాగునీటి సరఫరాలో ఎక్కడ కూడా సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా శాయంపేట మండలం జోగంపల్లిలోని మిషన్ భగీరథ తాగునీటి శుద్ధీకరణ ప్లాంట్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రా వాటర్ ఎక్కడినుండి వస్తుందని, నీటి సరఫరా పరిస్థితి ఎలా ఉందని, పంపుల పనితీరు, క్లోరినేషన్, ఇన్‌ట్రా డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థ, పంపింగ్ తీరు తదితర అంశాలను సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. శాయంపేట మండలంలోని 26 గ్రామాలకు రోజుకు ప్రస్తుతం సుమారు 5.35 ఎమ్ఎల్డీ నీటిని సరఫరా చేస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. నీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన అన్ని పంపులు పని చేసే స్థితిలో ఉన్నాయా, ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తినప్పుడు వెంటనే వినియోగించేందుకు స్టాండ్‌బై పంపులు, ప్రత్యామ్నాయ పరికరాలు అందుబాటులో ఉన్నాయా అని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు సురక్షితమైన తాగునీరు నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నీటి సరఫరా వ్యవస్థలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వాటిని వెంటనే గుర్తించి పరిష్కరించాలని, ప్రత్యామ్నాయ నీటి వనరులు, అదనంగా పరికరాలను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రజలకు తాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని పేర్కొన్నారు. అదేవిధంగా పరకాలలోని చలి వాగు కు సంబంధించిన చెక్ డ్యామ్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. చెక్ డ్యామ్ ద్వారా వరద నీరు సాఫీగా వెళ్లే విధంగా చేపట్టనున్న మరమ్మతు పనుల గురించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ ఇంట్రా ఆర్డబ్ల్యూఎస్ ఈఈ గాయత్రి, వాటర్ గ్రిడ్ ఈఈ సురేందర్, సాగునీటిపారుదల శాఖ ఈఈ సునీత, అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి

(మొదటి పేజీ తరువాయి..)
ప్రకటించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు భవిష్యత్తులోనూ తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

### ఎంజేపీ బాలికలకు ఘన సన్మానం..

మహాత్మ జ్యోతిబాపూలే జూనియర్ కళాశాలకు చెందిన 9 మంది బాలికలకు ఎంబీబీఎస్ సీట్లు, మరో 57 మంది బాలికలకు ప్రతిష్టాత్మక కళాశాలల్లో ఇంజినీరింగ్ సీట్లు లభించిన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించి అభినందించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని లయన్స్ క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమకొండ థౌజండ్ పిల్లర్స్ అధ్యక్షుడు వైద్యం రాజగోపాల్, కార్యదర్శి గంజి నరహరి, కోశాధికారి గంజి పాపయ్య, పాము శ్రీనివాస్, చొప్పరి సోమయ్య, ఈ.దయాకర్‌రావు, టి. నరేందర్, పి.వేణుమాధవ్, డి.రమేష్, జె.చంద్రశేఖర్, టి.సురేష్, సి.ఉపేందర్, డాక్టర్ వైద్యం గౌతమ్, మార్త పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసే ప్రతి టీచర్ ఉత్తములే

- ప్రభుత్వ ప్రత్యేక చొరవతో మారిన ప్రభుత్వ బడుల రూపురేఖలు
- కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
- కలెక్టరేట్ లో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం
- జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**హనుమకొండ, ఆయుధం:** విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాది వేసే ప్రతి ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయురాలు ఉత్తములేనని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి జ కలెక్టర్ పూలమాల వేసి..జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితాన్నే కాకుండా సమాజాన్ని, భవిష్యత్ తరాన్ని ఉత్తమ మార్గం వైపు మార్చగలరని, నడిపిస్తారని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాదని సమాజాన్ని నిలబెట్టే బాధ్యత కలిగి ఉంటుందన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయ వృత్తి కీలకమైందన్నారు. ఉపాధ్యాయుల కృషితోనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. తరగతి గదుల్లో పాఠ్యాంశాలే కాకుండా మానవత్వపు విలువలను ఉపాధ్యాయులు నేర్పిస్తున్నారని పేర్కొన్నారు. నిరుపేద విద్యార్థుల భవిష్యత్తుని ఉన్నత స్థానంలో నిలబెట్టేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు. విద్యారంగం బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటూ ఉండడంతో ప్రభుత్వ బడుల రూపురేఖలు మారాయని అన్నారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులను ఎన్నటికి మర్చిపోరని పేర్కొన్నారు. జిల్లాలో విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

జిల్లాలో పాఠశాల విద్యాశాఖలో ప్రాథమిక పాఠశాలలు 299, ప్రాథమికోన్నత పాఠశాలలు 146, ఉన్నత పాఠశాలలు 396 ఉన్నాయని... జిల్లాలో మొత్తం 841 పాఠశాలల్లో 1,56,995 మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. విద్యార్థుల నమోదు, హాజరు, అభ్యసన ఫలితాలు, ఎఫ్ఎల్ఎన్, డిజిటల్ విద్య, ఉపాధ్యాయుల సామర్థ్యాభివృద్ధి, సమాజ భాగస్వామ్యం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రాథమిక విద్యలో చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం, ప్రాథమిక గణిత నైపుణ్యాలు బలంగా ఉన్నప్పుడే విద్యార్థి తర్వాత విజయవంతంగా ముందుకు వెళ్తారన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా జిల్లాలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను గురించి జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్ నివేదించారు. గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా నిలిచిన ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు నెహ్రూ నాయక్, మనోజ్ కుమార్, ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్, ఏఎంఓ డాక్టర్ మన్మోహన్, సునీత, సుమా, పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by **V.P.CHANDER.** On Behalf of **VNR MEDIA**. Printed at Pragathi Graphics # 6-8-231, Sagara Veedhi, Hanumakonda.
Published at 2-2-414, Nayeem Nagar, Hanumakonda, TS-506001. RNI: TEL TEL 2019/78717, Email: ayudamdaily@gmail.com. Contact: 98480-15695